RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:78 MONDAY,AUGUST 17,2026 PAGES:9 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :78 సోమవారం, ఆగష్టు 17, 2026, పేజీలు -9 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మేడారం వనదేవతల సమక్షంలో చేయూత పెన్షన్లకు శ్రీకారం



### ములుగు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం

**తెలంగాణ పత్రిక:** మేడారం వనదేవతల సమక్షంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేయూత పెన్షన్లకు శ్రీకారం చుట్టారు. చేయూత పెన్షన్ల కొత్త లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. మేడారంలో సీఎం ఆదివారం పర్యటించారు. సమ్మక్క-సారలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. సమ్మక్క-సారలమ్మకు నిలువెత్తు బంగారం సమర్పించారు. మిగతా2లో

## కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్.. నాది సోషల్ జస్టిస్




**తెలంగాణ పత్రిక:** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ పార్టీ రాజకీయ వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హనుమకొండ జిల్లా పరకాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. మిగతా2లో

## తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం

### అకౌంట్లోకి నేరుగా రూ.1.50 లక్షలు.. ఈ ఒక్క పని చేస్తే చాలు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ తెలిపింది. ఎలక్ట్రిక్ ఆటోలపై భారీ సబ్సిడీ అందించనుంది. ఈ మేరకు కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ స్కీమ్ ద్వారా ఏకంగా రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ పొందవచ్చు. ప్రస్తుం ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా కూడా మార్చుకోవచ్చు.తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించేందుకు నూతన సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగా ఈ-ఆటోలు మిగతా2లో



## చేతబడుల కలకలం క్షుద్ర రాజకీయాలపై రేవంత్ రెడ్డి సంచలన హెచ్చరికలు.!



### బీఆర్ఎస్ కౌంటర్.. పరువు నష్టం దావా

### రాజకీయాల్లో కొత్త చర్చ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపు చోటు చేసుకుంది. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన వేదికలపై ఇప్పుడు 'చేతబడులు', 'క్షుద్ర పూజలు' అనే అంశాలు ప్రధానాంశంగా 2లో

## బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



- నిర్మాత బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరు
- నవ దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి
- సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా హాజరు
- వేడుకకు హాజరైన పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు

**తెలంగాణ పత్రిక:** ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ కుమార్తె జనని-సూర్య తేజ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మిగతా2లో

## మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని ఫొటోకు మంత్రి ఉత్తమ్ షరతు

సన్న బియ్యానికి కేంద్రం పూర్తి నిధులిస్తేనే ఫొటో ముద్రిస్తామని స్పష్టం

పేదల రేషన్ కార్డుల విషయంలో రాజకీయాలు వద్దని హితవు

రాష్ట్రం సన్నబియ్యం ఇస్తుంటే, కేంద్రం దొడ్డు బియ్యమే ఇస్తోందని విమర్శ

ప్రొటోకాల్ ప్రకారం రేషన్ షాపుల్లో ఇప్పటికే ప్రధాని ఫొటో ఉందని వెల్లడి

2



## వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర

- వచ్చే వారం నుంచి వరుసగా ఉద్యోగ నోటిఫికేషన్లు
- పారదర్శకతే లక్ష్యంగా టీజీపీఎస్సీ నియామక ప్రక్రియ
- ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షల నిర్వహణకు సర్కార్ ప్లాన్
- ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ పూర్తి చేశామన్న సీఎం రేవంత్
- వదంతులు నమ్మొద్దని, ప్రిపరేషన్‌పై దృష్టి పెట్టాలని యువతకు సూచన






## ట్రంప్‌ను 'ఫుడ్ ట్రక్'తో పోల్చిన ఇరాన్..

హార్మూజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ గట్టి కౌంటర్

ముందు సొంత భద్రత చూసుకోవాలంటూ ట్రంప్‌కు ఘాటు సూచన

ఈ వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య మరింత పెరిగిన దౌత్యపరమైన వేడి

**తెలంగాణ పత్రిక :** ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధిని మూసివేస్తామన్న తమ హెచ్చరికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇరాన్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది. ట్రంప్‌ను ఒక 'ఫుడ్ ట్రక్'తో పోలుస్తూ ఎద్దేవా చేయడమే కాకుండా, ముందు ఆయన 2లో




## అధికారమే లక్ష్యంగా భాజపా కసరత్తు ప్రజల సమస్యల వేదికగా బస్సు యాత్ర..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో రాబోయే రోజుల్లో అధికారమే ప్రధాన లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తన రాజకీయ వ్యూహాలకు పదును పెడుతోంది. అందులో భాగంగానే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా భారీ బస్సు యాత్ర చేపట్టేందుకు కసరత్తు వేగవంతం చేసింది. ప్రజలకు మరింత చేరువై, వారి ఇబ్బందులను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వారి తరపున పోరాటాలు నిర్వహించేందుకు ఈ యాత్రను ప్రాతిపదికగా మార్చుకోనుంది. ఈ యాత్ర ద్వారా ప్రతి గ్రామంలోని ప్రజలతో నేరుగా మమేకమై వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకోవాలని భాజపా అధిష్ఠానం నిశ్చయించింది. హైదరాబాద్ కేంద్రంగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. త్వరలోనే ఈ బస్సు యాత్రకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ మరియు మార్గదర్శకాలను పార్టీ వర్గాలు అధికారికంగా ప్రకటించనున్నాయి.

## కల్తీకి చెక్.. తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు..


ఆహార, ఔషధ నియంత్రణ శాఖలను విలీనం చేస్తూ

తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం 'టీజీ సేఫ్' పేరిట కొత్త ఏకీకృత అథారిటీ ఏర్పాటు

నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతి నియామకం

ఆహార, ఔషధాల కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యం

నియంత్రణ వ్యవస్థల ఆధునికీకరణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు



**తెలంగాణ పత్రిక :** తెలంగాణలో ఆహార, ఔషధాల నాణ్యతను పర్యవేక్షించేందుకు, కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వేర్వేరుగా పనిచేస్తున్న ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), ఔషధ నియంత్రణ (డ్రగ్స్ కంట్రోల్) విభాగాలను విలీనం చేస్తూ ఏకీకృత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



# మేడారం వనదేవతల సమక్షంలో చేయూత పెన్షన్లకు శ్రీకారం

మేడారం అభివృద్ధి పనులను సీఎం పరిశీలించారు. గట్టమ్మ ఆలయం దగ్గర పంచాయతీరాజ్ శాఖ పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం మేడారం నుంచి సీఎం ములుగు, పరకాల వెళ్లారు. పరకాలలో రూ.443.42కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ములుగులో రూ.868 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

**మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేశాం..**

కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. 16 ఎకరాల్లో రూ.63 కోట్లతో భవన సముదాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. వనదేవతలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. ఆనాడు టీపీసీసీ అధ్యక్షుడిగా ములుగు నుంచే తాను పాదయాత్ర ప్రారంభించానని ప్రస్తావించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని తీరుస్తామని హామీ ఇచ్చామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రామప్ప దేవాలయంతో సమానంగా మేడారం అభివృద్ధి చేశామని వెల్లడించారు. త్వరలోనే మల్లూరు నరసింహస్వామి ఆలయానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జంపన్న వాగును కూడా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

**ములుగు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం**

ములుగు అభివృద్ధికి ఏం కావాలో చెబితే.. నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. చదువు ఒక్కటే ఉద్యోగాన్ని ఇవ్వదని.. స్కిల్స్ కూడా కావాలని సూచించారు. ఇంటర్ తర్వాత విద్యార్థులు స్కిల్స్ నేర్చుకోవాలని అన్నారు. స్కిల్స్ ఉన్నవారికి జర్మనీ, జపాన్, కొరియాలో మంచి అవకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు జర్మనీ, జపాన్, కొరియన్ భాషలు నేర్పిస్తామని చెప్పుకొచ్చారు. రక్తం పంచుకుని పుట్టకపోయినా తమ మంత్రి సీతక్కను సొంత ఆడబిడ్డలాగా చూస్తామని తెలిపారు. ఆస్తిలో భాగం ఇవ్వాల్సి వస్తోందని ఒకరు సొంత చెల్లినే బయటకు నెట్టివేశారని విమర్శించారు. కుమారుడికి బుద్ధి చెప్పాల్సిన తండ్రి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారని ఎద్దేవా చేశారు. బిడ్డకే న్యాయం చేయలేని వారు.. ప్రజలకు న్యాయం చేస్తారా? అని ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బందులు పడాలని అఘోరా పూజలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కానీ దేవుడు తమవైపు ఉన్నారని.. వర్షాలు కురిపించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# కేసీఆర్‌ది ఫ్యామిలీ జస్టిస్.. నాది సోషల్ జస్టిస్

హనుమకొండ జిల్లా పరకాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రతిపక్షాల విమర్శలను తీవ్రంగా తిప్పికొట్టారు. 'వెయ్యిమంది కేసీఆర్‌లు ఏకమై వచ్చినా తనను ఏమీ చేయలేరని' అని సీఎం వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలన కేవలం తన కుటుంబ శ్రేయస్సుకు సంబంధించిన 'ఫ్యామిలీ జస్టిస్' అయితే, తమ కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేసే 'సోషల్ జస్టిస్' అని స్పష్టం చేశారు. గత ఉద్యమకాలాన్ని గుర్తుచేస్తూ.. 'అగ్గిపెట్టె అఘోరా రావు పెట్రోల్ పోసుకుని విద్యార్థులను రెచ్చగొట్టాడు. కేసీఆర్ కుటుంబం వీధి నాటకాలు ఆడితే యువత ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నారు' అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం నిరుద్యోగ యువతను రెచ్చగొట్టి మళ్లీ బలి తీసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంపై విమర్శలు గుప్పిస్తూ.. 'కార్యకర్తలు ఇచ్చిన రక్తాన్ని కూడా ప్రైవేట్ ఆస్పత్రులకు అమ్ముకున్న రక్తం పీల్చే రక్తపిపాసులు వారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత, నిరుద్యోగులు రాజకీయంగా ఎవరి ప్రచారాలకు లోనుకావద్దని కోరారు. 'నిరుద్యోగుల కోసం ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపడతాం, శ్రద్ధగా చదువుకోండి. ఆ రాక్షసుల మాటలు నమ్మి మోసపోవద్దు' అని సీఎం సూచించారు. కేసీఆర్ సీఎం అయితే ఆ ఒక్క కుటుంబానికే లాభం జరుగుతుందని, అదే తాను సీఎం అయితే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఎవరికి పదవులు దక్కాయి, తమ పాలనలో ఎవరికి హోదాలు లభించాయో ప్రజలు బేరీజు వేసుకోవాలని సీఎం కోరారు. రాష్ట్రంలో ప్రతి అంశంపైనా రాబోయే సెప్టెంబర్ శాసనసభ సమావేశాల్లో సమగ్రంగా చర్చించి అన్ని లెక్కలూ స్పష్టంగా చెప్తానని సీఎం స్పష్టం చేశారు. 'గత పాలనలో బోల్తా పడ్డ రాష్ట్ర బండిని మళ్లీ పట్టాలెక్కించి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నాం. ప్రజలంతా సహకరిస్తే తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్తాం' అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం..

ఆటో డ్రైవర్లకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ తెలిపింది. ఎలక్ట్రిక్ ఆటోలపై భారీ సబ్సిడీ అందించనుంది. ఈ మేరకు కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ స్కీమ్ ద్వారా ఏకంగా రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ పొందవచ్చు. ప్రస్తుం ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా కూడా మార్చుకోవచ్చు.తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. పట్టణ ప్రాంతాల్లో కాలుష్యాన్ని తగ్గించేందుకు నూతన సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగా ఈ-ఆటోలు కొనుగోలు చేయాలనుకునేవారికి భారీ మొత్తంలో సబ్సిడీ అందిస్తోంది. ఒక్కో వాహనంపై గరిష్టంగా రూ.1.50 లక్షల సబ్సిడీ ఇస్తోంది. మొత్తం 18,766 ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేయాలని ప్రభుత్వ లక్ష్యం నిర్దేశించుకుంది. తొలి దశలో వీటిని అందించాలని భావిస్తోంది. ముందుగా పెట్రోల్, డీజిల్ ఆటోలను దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తారు. అనంతరం వీటిని సబ్సిడీపై లబ్దిదారులకు అందిస్తారు. తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ పథకం ద్వారా దీనిని అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ పథకాన్ని స్టార్ట్ చేయనుంది

**ఏకంగా రూ.1.50 లక్షల సబ్సిడీ**

ఆటో డ్రైవర్లు ఎలక్ట్రిక్ రెట్రోఫిట్ కిట్ లేదా ఈ-ఆటో కొనుగోలు చేయడానికి రూ.1.50 లక్షల సబ్సిడీ అనేది అందిస్తారు. ముందుగా ఆటో యూనియన్లతో దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే కిట్ తయారీదారులను ఎంపిక చేయడం, ధరలను ఖరారు చేయడం లాంటి చర్యలు చేపట్టనుంది. సబ్సిడీ అందించేందుకు ఒక ఆన్ లైన్ పోర్టల్ త్వరలోనే ప్రారంభించనున్నారు. ఈ పోర్టల్ ద్వారా డ్రైవర్లు దరఖాస్తు చేసుకుని సబ్సిడీ పొందవచ్చు. ఇక దరఖాస్తులను పరిశీలించడం, ఆర్‌టీఏ డాక్యుమెంట్లను జారీ చేయడం వంటివి పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతాయి. అర్హులను డీబీటీ ప్రక్రియ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్లలో సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం జమ చేయనుంది. ఈ ప్రక్రియ మొత్తం పాదర్శకంగా మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది త్వరలో విధివిధానాలు జారీ ఈ సబ్సిడీ పథకానికి తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్ 2026గా ప్రభుత్వం నామకరణం చేసింది. రాష్ట్ర కేబినెట్ కూడా ఈ పథకానికి ఆమోదం తెలిపింది. శుక్రవారం జరిగిన మంత్రివర్గ సమావేశ ంలో దీనిని ఆమోదించారు. సోమవారం ఈ పథకానికి సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసే అవకాశముంది. అనంతరం పథకం విధివిధానాలు విడుదల చేయనున్నారు. ఈ పథకంలో భాగంగా డ్రైవర్లకు రెండు ఆప్షన్లు ఉంటాయి. కాంపోనెంట్ ఏ కింద ఇప్పటిక ఉన్న పెట్రోల్, డీజిల్ వెహికల్‌కు ఎలక్ట్రిక్ కిట్ అమర్చుకోవచ్చు. కాంపోనెంట్ బి కింద పాత ఆటోలో స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు చేసుకోవచ్చు. ఈ రెండు ఆప్షన్ల కింద రూ.1.50 లక్షల వరకు సబ్సిడీ పొందే అవకాశముంది.

# మోదీ ఫొటో కావాలంటే సన్నబియ్యం డబ్బులివ్వండి

స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రాన్ని ముద్రించాలన్న డిమాండ్‌పై తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. సన్న బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు సమకూరిస్తేనే, కార్డులపై ప్రధాని ఫొటోను ముద్రించే అంశాన్ని పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చే ఈ పథకం విషయంలో అనవసర వివాదాలు సృష్టించవద్దని ఆయన హితవు పలికారు. సూర్యాపేటలో నిన్న మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రేషన్ బియ్యం పంపిణీపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేసేందుకు రూ. 14.9 కోట్లు ఖర్చు చేస్తోందని, అయితే కేంద్రం నుంచి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే సరఫరా అవుతున్నాయని ఆయన తెలిపారు. కొందరు తగినంత ఆర్థిక సహకారం అందించకుండానే రేషన్ బియ్యం పంపిణీపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పట్ల ఉన్న గౌరవంతో, ప్రొటోకాల్‌కు అనుగుణంగా ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ప్రధాని ఫొటోను ప్రదర్శిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన చిత్రాలను కార్డులపై ముద్రించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కల్తీకి చెక్.. తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు..

ఈ కొత్త సంస్థకు 'టీజీ సేఫ్' (తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్) అని నామకరణం చేసింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. 'టీజీ సేఫ్' నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతిని నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ మరో జీవోను విడుదల చేసింది. ఆయన గతంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. రాష్ట్రంలో ఆహార వ్యాపార కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యత లేని, నకిలీ ఆహార పదార్థాలు, ఔషధాలను నిరోధించి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం తన జీవోలో పేర్కొంది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940 కింద నిబంధనల అమలు, పర్యవేక్షణను బలోపేతం చేయడమే ఈ విలీనం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేసింది. ఈ రెండు విభాగాల లక్ష్యాలు ప్రజారోగ్యం, వినియోగదారుల భద్రత, నాణ్యతా ప్రమాణాల హామీ వంటి ఉమ్మడి అంశాలతో ముడిపడి ఉన్నాయని ప్రభుత్వం వివరించింది. ఈ కొత్త ఏకీకృత వ్యవస్థ కింద డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ అండ్ ప్రాసిక్యూషన్, లేబొరేటరీ, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పనిచేస్తాయి. అయితే, ఆహార భద్రత, ఔషధ నియంత్రణ చట్టాల ప్రకారం సంబంధిత అధికారుల చట్టబద్ధమైన అధికారాలు యథాతథంగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ తరహా ఏకీకృత విధానం ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నట్లు తెలిపింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నియంత్రణ వ్యవస్థలను ఆధునికీకరించేందుకు, ప్రస్తుతం ఉన్న యంత్రాంగాలను సమీక్షించేందుకు ఒక రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వ్యవస్థాగత ఆధునికీకరణ, సర్వీస్ రూల్స్ సమన్వయం, క్షేత్రస్థాయి యూనిట్లు, ప్రయోగశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ఈ కమిటీ సమగ్ర అధ్యయనం చేసి, జాతీయ, అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ఒక పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థను రూపొందించేందుకు సూచనలు చేస్తుంది.

## చేతబడుల కలకలం క్షుద్ర రాజకీయాలపై రేవంత్ రెడ్డి సంచలన హెచ్చరికలు.!

రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపు చోటుచేసుకుంది. ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన వేదికలపై ఇప్పుడు 'చేతబడులు', 'క్షుద్ర పూజలు' అనే అంశాలు ప్రధానాంశంగా మారాయి. పదేళ్లు అధికారంలో ఉండి, పాతికేళ్లు తెలంగాణలో రాజకీయం చేసిన బీఆర్ఎస్ నేతలు, ప్రభుత్వంపై, ప్రజలపై పొరుగు రాష్ట్రాలకు వెళ్లి అఘోరాలతో క్షుద్ర పూజలు చేయిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కూకట్‌పల్లిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. "బుద్ధి సరిగ్గా లేకపోతే చేసే క్షుద్ర పూజలే తిరగబడతాయి. అదే జరిగితే మిమ్మల్ని మీ ఫామ్‌హౌస్‌ల నుంచి బయటకు రాకుండా అష్ట దిగ్బంధనం చేస్తాయి" అని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, కానీ మూఢనమ్మకాలను, క్షుద్ర రాజకీయాలను పీఠమెక్కించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ కౌంటర్.. పరువు నష్టం దావా**

ముఖ్యమంత్రి చేసిన ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అబద్ధాలను పదే పదే ప్రచారం చేస్తున్నారని, ఆధారాలు లేకుండా చేసే ఆరోపణలను సహించేది లేదని ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తన ఆరోపణలను నిరూపించుకోవాలని, లేనిపక్షంలో పరువు నష్టం దావాతో కోర్టుకు ఈడుస్తామని హరీశ్ రావు హెచ్చరించారు.

**రాజకీయాల్లో కొత్త చర్చ:**

ప్రస్తుతం రాష్ట్రంలో ఈ ఆరోపణల పర్వం హాట్ టాపిక్‌గా మారింది. ప్రజా సమస్యలను పక్కనబెట్టి మూఢనమ్మకాలతో మైండ్ గేమ్ ఆడటం సమాజానికి ప్రమాదకరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల వేళ ఈ అంశం కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీల మధ్య మరింత గందరగోళానికి, మాటల యుద్ధానికి దారితీస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టే క్రమంలోనే ఈ క్షుద్ర పూజల అంశాన్ని తెరపైకి తెచ్చిందా? లేక నిజంగానే ప్రతిపక్షాలు ఇటువంటి పనులకు పాల్పడుతున్నాయా? అన్నది ఇప్పుడు సామాన్యుల నుంచి రాజకీయ వర్గాల వరకు ప్రధాన చర్చనీయాంశమైంది.

## బండ్ల గణేశ్ కుమార్తె వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

ప్రముఖ సినీ నిర్మాత, నటుడు బండ్ల గణేశ్ కుమార్తె జనని–సూర్యతేజ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా హాజరయ్యారు. వేడుకలో బండ్ల గణేశ్ కుటుంబసభ్యులతో సీఎం రేవంత్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు. వారంతా నూతన దంపతులను అభినందించి, ఆశీర్వదించారు. ప్రముఖుల రాకతో వివాహ ప్రాంగణం కోలాహలంగా మారింది. బండ్ల గణేశ్ ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానిస్తూ కనిపించారు.

## ట్రంప్‌ను 'ఫుడ్ ట్రక్'తో పోల్చిన ఇరాన్..

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మూసివేస్తామన్న తమ హెచ్చరికలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు ఇరాన్ తీవ్రస్థాయిలో బదులిచ్చింది. ట్రంప్‌ను ఒక 'ఫుడ్ ట్రక్'తో పోలుస్తూ ఎద్దేవా చేయడమే కాకుండా, ముందు ఆయన తన సొంత భద్రత గురించి ఆలోచించుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఇప్పటికే ఉన్న ఉద్రిక్తతలను మరింత పెంచింది. ట్రంప్ విదేశాంగ విధానాలు, హెచ్చరికలు స్థిరంగా ఉండవని, రోడ్డు పక్కన ఉండే ఫుడ్ ట్రక్కులు తమ మెనూను, ప్రదేశాన్ని మార్చినట్లుగానే ఆయన తీరు కూడా ఉంటుందని ఇరాన్ దౌత్య వర్గాలు విమర్శించాయి. స్థిరమైన దౌత్యనీతి లేని నాయకుడిగా అభివర్ణించేందుకే ఈ 'ఫుడ్ ట్రక్' పదాన్ని ప్రయోగించినట్లు అంతర్జాతీయ మీడియా విశ్లేషిస్తోంది. అంతేకాకుండా, అమెరికాలో ట్రంప్ ఎదుర్కొంటున్న రాజకీయ, న్యాయపరమైన సవాళ్లను ప్రస్తావిస్తూ, ఇరాన్‌కు సలహాలిచ్చే ముందు తన భద్రత గురించి చూసుకోవాలని టెహ్రాన్ హితవు పలికింది. పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలిపే హర్మూజ్ జలసంధి ప్రపంచ వాణిజ్యానికి అత్యంత వ్యూహాత్మకమైనది. ప్రపంచ సముద్ర చమురు రవాణాలో 20 శాతానికి పైగా, అంటే రోజుకు సుమారు 21 మిలియన్ బ్యారెళ్ల చమురు ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. తమపై పాశ్చాత్య దేశాలు విధించే ఆంక్షలకు ప్రతిగా ఈ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ తరచూ హెచ్చరిస్తుండగా, అక్కడ నౌకల స్వేచ్ఛా రవాణాకు ఆటంకం కలిగిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని అమెరికా స్పష్టం చేస్తూ వస్తోంది.

## వచ్చే వారం నుంచి ఉద్యోగ నోటిఫికేషన్ల జాతర!

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తూ వచ్చే వారం నుంచి వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి వరుసగా నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. మరోవైపు ప్రభుత్వ శాఖల్లో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి పోటీ పరీక్షలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ రెండు కీలక ప్రకటనలతో ఉద్యోగార్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. నిన్న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీజీపీఎస్సీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఛైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడారు. నియామక ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. చిన్న పొరపాటు జరిగినా వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని, అందుకే ప్రతి దశలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రశ్నాపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనం వరకు అన్ని ప్రక్రియల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పొరపాట్లకు తావులేని వ్యవస్థను రూపొందిస్తున్నట్లు వివరించారు.

# ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం

**-వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటిన కట్కూరి భూపాల్‌రెడ్డి కుటుంబం**
**-ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక ఆదాయం**
**-ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు**

**నంగునూరు, ఆగస్టు 16(తెలంగాణ పత్రిక):**
ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే దిశగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు కట్కూరి భూపాల్ రెడ్డి కుటుంబం ముందడుగు వేసింది. తమ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని నిర్ణయించుకున్న కట్కూరి భూపాల్‌రెడ్డి, ఆయన భార్య సమత, తల్లి ఆనందమ్మ, అత్త పుష్పలత ఆదివారం ఆయిల్‌పామ్ మొక్కలు నాటారు. కుటుంబ సభ్యులంతా కలిసి మొక్కలు నాటడంతో వ్యవసాయ క్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది. సంప్రదాయ పంటలతో పోలిస్తే ప్రత్యామ్నాయ, దీర్ఘకాలిక ఆదాయాన్ని అందించే పంటలపై రైతుల్లో ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగుకు ప్రాధాన్యం



ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే కట్కూరి భూపాల్‌రెడ్డి కుటుంబం ఆయిల్‌పామ్ సాగును ఎంచుకుని తమ పొలంలో మొక్కలు నాటడం విశేషంగా నిలిచింది. ఆయిల్‌పామ్ పంటకు అనుకూలమైన భూమి, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో సాగు చేపడితే దీర్ఘకాలంలో స్థిరమైన ఆదాయానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. పంట ప్రారంభ దశలో మొక్కల సంరక్షణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, కలుపు నివారణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. మొక్కలు నాటినప్పటి నుంచి క్రమం తప్పకుండా శాస్త్రీయ పద్ధతుల్లో యాజమాన్య చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా కట్కూరి భూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు కొత్త పంటల వైపు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా భవిష్యత్‌లో మంచి ఆదాయం పొందవచ్చన్న ఉద్దేశంతోనే తమ వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కలను జాగ్రత్తగా సంరక్షిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు కలిసి ఆయిల్‌పామ్ మొక్కలు నాటడం ద్వారా వ్యవసాయంపై తమకున్న ఆసక్తిని చాటుకున్నారు. సంప్రదాయ సాగుతో పాటు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. ఆయిల్‌పామ్ సాగు వైపు మరింత మంది రైతులు ఆసక్తి చూపితే వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అంబేద్కర్ స్ఫూర్తితోనే ముందుకు సాగుతాం విమర్శలు పట్టించుకోం

**-డిక్కీ కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ స్పష్టికరణ**

**జగిత్యాల, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక):**
జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు డిక్కి జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో తహ సీల్ చౌరస్తాలోని భారతరత్న డా. బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జగిత్యాల ఎరుకుల సంఘం అధ్యక్షుడు శ్రీరాం బిక్షపతి పూలమాలతో నివాళులు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు సమానత్వం న్యాయం సామాజిక సంస్కరణలో తన ఆలోచనలు ఆశయాలు



ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తిని పొందటంతో పాటు స్మరించుకోవాలని అన్నారు. నల్ల శ్యామ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో తాను సొంతంగా ఇట్టి ఈ కార్యక్రమం అంబేద్కర్ అభిమానంతో స్వచ్ఛందంగా నిర్వహించడం జరుగుతుందని కొందరు గిట్టనివారు ఎవరు ఎన్ని విమర్శలు చేసిన పట్టించుకోమని అంబేద్కర్ స్ఫూర్తితోనే ముందుకు సాగుతమని స్పష్టం చేశారు. అనంతరం బిక్షపతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం మని నిర్వాహకులు నల్ల శ్యామ్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య ఆనం తుల కాంతరావ్ చిత్తారి ప్రభాకర్ ప్రవీణ్ కుమార్ కం టె అంజయ్య కూర్మాచలం ఉమమహేష్ సుంకరిపల్లి అశోక్ సంకె మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రజక జనసేవా సంఘం పట్టణ, యువజన కమిటీలు ప్రకటన

**కొత్తగూడెం, ఆగస్టు 16:(తెలంగాణ పత్రిక)**
కొత్తగూడెం రజక జనసేవా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం పట్టణంలోని దుర్గా టాకీస్ వెనుక ఉన్న ప్లే స్కూల్‌లో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జరిగిన ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణ కమిటీతో పాటు యువజన కమిటీలను ప్రకటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రజకులందరూ సంఘంలో భాగస్వాములై ఐక్యంగా ఉండాలని, రజక జనసేవా సంఘం బలోపేతానికి భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి కమిటీలను ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. రజకుల సమస్యల పరిష్కారానికి సంఘం ద్వారా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో శనిగారపు శంకర్, రాచర్ల వీరయ్య, ఇంద్రాల మురళి, మంచినీళ్ల భిక్షం, గండారపు నరేందర్, ఇంద్రాల సత్యనారాయణ, కొలిపాక గణేష్, గొల్లపల్లి భద్రయ్య, ఇంద్రాల శ్రీధర్, కొత్తకొండ ఎల్లయ్య, లంక ఉప్పలయ్య, మాచర్ల శంకర్, రాసాల శ్రీను, నారాయణపేట కనకరాజు, భావనపల్లి ఉపేందర్, సీహెచ్ ప్రసాద్, గూడెం ముండయ్య, గంపల రవీందర్, సట్ల శేఖర్, కొత్తకొండ శేఖర్, కొరిపాక సురేందర్, సట్ల రవి తదితరులు పాల్గొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ రజక జనసేవా సంఘం కొత్తగూడెం ప్రధాన కార్యదర్శి ఇంద్రాల మురళి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 16**
ఆగస్ట్17 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు




ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# అరెస్టులతో బీజేపీ గొంతును అణచలేరు

**-ముందస్తు అరెస్టులను ఖండించిన మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి**

**ఆత్మకూరు, ఆగస్టు 16: (తెలంగాణ పత్రిక):**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటన నేపథ్యంలో ఆత్మకూరు మండలంలో బీజేపీ నాయకులు, ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. సీఎం పర్యటనకు ఎలాంటి ఆటంకం కలిగించని తమ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. ఆత్మకూరు పోలీసులు అరెస్టు చేసి దామెర పోలీస్‌స్టేషన్‌కు తరలించారని, ఇలాంటి నిరంకుశ వైఖరిని తాము గతంలో చూడలేదని




విమర్శించారు. అరెస్టులతో బీజేపీని, ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, నీరుకుళ్ల సర్పంచ్ తడక నీరజ, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు ఎండీ బాబుమియా, బీజేపీ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ ఉన్నారు.

## విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలకు డిఈ కొత్తూరి గంగారాం కు ప్రశంస పత్రం



**జగిత్యాల, ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక):**
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల డివిజన్ విద్యుత్ శాఖలో డివిజనల్ ఇంజనీర్ గా కొత్తూరి గంగారాం కు ఉత్తమ సేవలకు గాను మైనారిటీ శాఖ మంత్రి మహమ్మద్ హజరుద్దీన్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలెక్టర్ సత్యప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ విద్యుత్ శాఖలో నిబద్ధతో సేవలు అందిస్తే తగిన గుర్తింపు కచ్చితంగా ఉంటుందని అన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తున్న అధికారులు సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

## 61 వ సారి రక్తదానం చేసిన సామాజిక వేత్త చింత సుదీర్




**జగిత్యాల,ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక):**
జగిత్యాల మాత శిశు హాస్పిటల్ లో అబ్దుల్ నస్రీన్ కోరుట్ల కి చెందిన తను డెలివరి కి జగిత్యాల మాతశిశు దవాఖానలో గురువారం రోజు పండటి బిడ్డకి జన్మనిచ్చింది. కానీ బాబుకి రక్త కణాలు తక్కువ ఉండటం వలన అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తదాత కావాలని సామాజిక వేత్త రక్తదాత చింత సుదీర్ కి తెలియజేయడటంతో వెంటనే ప్రభుత్వ రక్తనిదికి వెళ్లి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తాన్ని (ఆర్డిబి)దానం చేశారు. మాతశిశు హాస్పిటల్ యాజమాన్యం బ్లడ్ బ్యాక్ సిబ్బంది జగిత్యాల రక్తదాతల బృందం చింత సుదీర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రక్త దానం అనంతరం చింత సుదీర్ మాట్లాడుతూ ప్రతి 18 సం నిండిన యువత 65 సం వరకు రక్తదానం చేయవచ్చని రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యం కూడ చాలా బాగుంటుందని తెలియజేశారు.

## చేనేత సంఘ చైర్మన్ ను సన్మానించిన జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధి లు



**కామారెడ్డి, ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**
కామారెడ్డి జిల్లా దోమకొండ చేనేత సహకార సంఘం చైర్మన్ బత్తిని సిద్ధ రాములును కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధులు ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధులు సిరియాల లక్ష్మీనరసింహులు, సబ్బని ధరంపురి, బొమ్మరి రాజయ్య, దోమకొండ సర్పంచ్ ఐరన్ నరసయ్య, న్యాయవాదులు జగన్నాథం సిద్ధరాములు పాల్గొన్నారు.

## దోమకొండలో వాజ్పేయి వర్ధంతి వేడుకలు



కామారెడ్డి, ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
భారతీయ జనతా పార్టీ దోమకొండ మండలం శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి బీజేపీ కార్యకర్తలు నివాళులు అర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి దోమకొండ మండల అధ్యక్షుడు మద్దూరు భూపాల్ రెడ్డి, బీజేవై మండల అధ్యక్షుడు కంది మనోజ్ కుమార్, బిజెపి కిషన్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీందర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు తిప్పాపురం రవి, రాజేష్, రాము, 106 భూత అధ్యక్షుడు భరత్, శివ, కార్యకర్తలందరూ పాల్గొన్నారు .

## కామారెడ్డిలో వాజ్పేయి వర్ధంతి



కామారెడ్డి ,ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యులు, మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్ర పటానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు నివాళులు అర్పించారు.

## ముందస్తు అరెస్టులకు ఆయా పార్టీల నేతల నిరసన

-ప్లకార్డులు చేతబూని హామీలు నెరవేర్చాలని డిమాండ్



ఆత్మకూరు: ఆగస్ట్ 16, (తెలంగాణ పత్రిక):
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటన సందర్భంగా ముందస్తు అరెస్టు చేసిన బీజేపీ నాయకులు దామెర పోలీస్‌స్టేషన్‌లో ప్లకార్డులతో నిరసన తెలిపారు. 2023 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. ప్రశ్నించే నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈ నిరసనలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల శ్రీకాంత్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఇరుసడ్ల సదానందం, ఎండి బాబు (చిరు), మాజీ ఎంపీటీసీ 'ఆల్ ఇన్ వన్' శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు



తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు16):
ఆసియా ఖండంలో ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను రాష్ట పంచాయితిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి సీతక్కతో కలిసి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆదివారం మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు ఇల్లందు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ఎమ్మెల్యే ఇంట పెళ్లికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

కామారెడ్డి, ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలం కంధర్‌పల్లి గ్రామంలో ఆదివారం సందడి నెలకొంది. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు కుమార్తె జొనిట-దాస్ వివాహ విందు కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 12:40 గంటలకు హెలికాప్టర్ ద్వారా గ్రామ శివారులోని హెలిప్యాడ్ వద్దకు సీఎం రేవంత్రెడ్డి చేరుకున్నారు. అక్కడి నుంచి 12:45 గంటలకు వివాహ వేడుక జరుగుతున్న ప్రాంగణానికి రాగా.. ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు కుటుంబ



సమేతంగా ఘనంగా స్వాగతం పలికారు. వేదికపైకి చేరుకున్న ముఖ్యమంత్రి వధూవరులు జొనిట, దాస్లను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. సుమారు 20 నిమిషాల పాటు వేడుకలో పాల్గొని, ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం అక్కడి నుంచి తిరుగుపయనమయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొన్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో గ్రామం అంతా భారీ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.


# భౌరంపేట్‌లో బంగారుమైసమ్మ, మల్లికార్జున స్వామివార్లకు

-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రత్యేక పూజలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 16:
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్‌లో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి (బౌరమ్మగుడి) ఆలయ వార్షికోత్సవం, శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదివారం రెండు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.. అనంతరం శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారు,



అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, భౌరంపేట్ గ్రామంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి వెల్లివిరియాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు జిన్నారం వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలీస్ గోవింద్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి



శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాచారం మురళీ యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎం. యాదిరెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం కామారెడ్డి జిల్లా బిచ్కుందకు విచ్చేశారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు కుమార్తె వివాహ విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు బిచ్కుందకు చేరుకున్న ముఖ్యమంత్రిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా చర్చించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు ఘన స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షులు

కామారెడ్డి, ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుమార్తె జొనిటవివాహ విందు వేడుకకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ,కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఘన స్వాగతం పలికి సాదరంగా ఆహ్వానించారు. వివాహ విందు వేడుకకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి, వారి జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కుటుంబ సభ్యులను ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి , టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ , పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ రావు , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ,



నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవ్ రెడ్డి , పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని 20న కలెక్టరేట్ ముందు సిపిఎం ధర్నా

-సిపిఎం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

కామారెడ్డి ,ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కామారెడ్డిలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను గుర్తించి ప్రత్యేక నియామక క్యాలెండర్ ప్రకటించాలని, నిరుద్యోగులకు వయోపరిమితి సడలింపుతో పాటు పోటీ పరీక్షలకు తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 2014లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, 12 సంవత్సరాలు గడిచినా ఆ హామీని నెరవేర్చలేకపోయిందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించి, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని





హామీ ఇచ్చిందని, రెండున్నరేళ్లు గడుస్తున్నా కేవలం 16 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయకుండా, కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుంటూ, హాస్టళ్లలో ఉంటూ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోందని తెలిపారు. కనీసం ప్రభుత్వేతర రంగాల్లోనైనా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉద్యోగాలు వచ్చే వరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధి సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 20న కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్, మొతీరామ్, కొత్త నరసింహులు, అరుణ్ ,రేణుక ,రాజనర్సు, దొడ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ఆగస్టు,16, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణంలోని 11వ వార్డ్ లో చేపడుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన చైర్మన్ పుల్కం రాజు,



పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే స్థానికంగా వర్షపు నీరు, మురుగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు.

# వేములవాడ లడ్డూ సత్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈవో

-భక్తులకు మెరుగైన లడ్డూ సేవలే లక్ష్యం

వేములవాడ, ఆగస్టు,16, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని లడ్డూ సత్రాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లడ్డూ తయారీ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. లడ్డూ కొట్టే విభాగం, లడ్డూ ప్యాకింగ్ చేసే ప్రదేశం, పిండి రుబ్బే విభాగం తదితర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు, పనితీరుపై ఆరా తీశారు. లడ్డూ తయారీలో పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి, భక్తులకు మరింత నాణ్యమైన, పరిశు





భ్రమైన లడ్డూలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. లడ్డూ తయారీ ప్రక్రియలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా, పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో డీఈఓ నవీన్, ఏఈఓ మహేష్, పర్యవేక్షకులు రాజేందర్, సీనియర్ అసిస్టెంట్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడకు చేరుకున్న తిరంగా విహార్ యాత్ర

-విహెచ్‌పి, బజరంగ్ దళ్ కార్యకర్తల ఘన స్వాగతం

వేములవాడ, ఆగస్టు,16, తెలంగాణ పత్రిక.

దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవం,వందేమాతరం' గీత ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'తిరంగా విహార్ యాత్ర' ఆదివారం వేములవాడకు చేరుకుంది. సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ వీర్ హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర, కొండగట్టు హనుమాన్ దేవాలయం మీదుగా కరీంనగర్ దుర్గాభవాని ఆలయానికి బయలుదేరింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణానికి చేరుకున్న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ మహంకాళి జిల్లా కార్యకర్తలకు స్థానిక విహెచ్‌పి, బజరంగ్ దళ్ నాయకులు, ప్రతినిధులు ఘనంగా స్వాగతం



పలికారు. ఈ తిరంగా విహార్ యాత్రలో సుమారు 40 ద్విచక్ర వాహనాలపై 80 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. చేతుల్లో జాతీయ జెండాలు ధరించి, "వందేమాతరం", "జై హింద్" నినాదాలతో హోరెత్తిస్తూ సాగిన ఈ బైక్ ర్యాలీ పట్టణంలో దేశభక్తిని, హిందూ ధర్మ చైతన్యాన్ని, జాతీయ ఐక్యతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావుతో పాటు నాయకులు గుండోజీ గోపాల్, గన్నమనేని ప్రదీప్ రావు, విశాల్ కుమార్, సాయికృష్ణ, వల్లకట్ల సుకుమార్, వెదిరె రాంరెడ్డి, కడవ సతీష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు రాజ్యాంగబద్ధమైన హక్కు కల్పించాలి: సిఐటియు డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 16

దమ్మపేట: కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని, ఈ పథకాలను సజావుగా కొనసాగించేందుకు ప్రభుత్వం రాజ్యాంగబద్ధమైన హక్కు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో బత్తుల శ్రీను అధ్యక్షతన ఆదివారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ... ప్రభుత్వం చూపిన నిర్లక్ష్యం వల్లే కళ్యాణలక్ష్మి



పథకంపై హైకోర్టు తీర్పు వెలువడిందని విమర్శించారు. ఇప్పటికే ఈ పథకాల అమల్లో జాప్యం జరగడం, దరఖాస్తు చేసుకున్న వారికి నగదు విడుదల కాకపోవడంతో ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలు పెళ్లిళ్ల ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి చట్టబద్ధత కల్పించడం ద్వారా పథకాలను పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల హామీ మేరకు ఆర్థిక సాయం పెంచి, తులం బంగారం అందజేసి పేద కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, మండల నాయకులు కౌలూరి రామకృష్ణ, సత్యవతి, విక్రమ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన గడ్డం ఇందుప్రియ

కామారెడ్డి ,ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతరావు కుమార్తె జోనిట వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వివాహ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గడ్డం ఇందుప్రియ ముఖ్యమంత్రి



ఎనుముల రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ,డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకకు హాజరైన ప్రముఖులు నూతన వధూవరులకు దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి తిరుమల్ గౌడ్

కామారెడ్డి ,ఆగస్టు 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండకు చెందిన కంశెట్టి లింబాద్రి- సత్యవ్వల కుమారుడు సురేష్ వివాహానికి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ హాజరయ్యారు. ఆదివారం దోమకొండలోని పెరిక సంఘం భవనంలో సురేష్ - సౌజన్యల వివాహము జరిగింది. ఈ



సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం వైస్ చైర్మన్ సుంచు రాములు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల పసికందుకు రక్తదానం చేసిన పాత్రికేయుడు



రాయికల్ మండల ఆగస్టు 16(తెలంగాణ పత్రిక):

అత్యవసర పరిస్థితుల్లో నాలుగు రోజుల పసికందుకు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయుడు నాగమల్ల శ్రీకర్. జగిత్యాల పట్టణానికి చెందిన శివకుమార్ దంపతులకు ఇటీవల కవల పిల్లలు జన్మించారు. వీరిలో నాలుగు రోజుల పసికందుకు అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడింది. విషయం తెలుసుకున్న నాగమల్ల శ్రీకర్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించి పసికందు ప్రాణాలు కాపాడేందుకు తన వంతు సహాయం అందించిన శ్రీకర్‌ను పట్టణ ప్రజలు, పాత్రికేయులు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# శంకరపట్నంలో కొత్తగా ఏఎస్ ఎలక్ట్రానిక్స్.. ప్రారంభించిన ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక (ఆగష్టు 16):

కరీంనగర్ జిల్లా శంకరపట్నం: మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎస్ ఎలక్ట్రానిక్స్ షాప్‌ను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి, కేశవపట్నం గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. షాప్ నిర్వాహకుడు పూదరి అజయ్ మాట్లాడుతూ నాణ్యమైన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్నిచర్‌ను సరసమైన ధరలకు అందించనున్నట్లు తెలిపారు. షాప్‌లో మొబైల్స్, ఫ్రిజ్‌లు, టీవీలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మండల ప్రజలు షాప్‌ను సందర్శించి తమకు అవసరమైన వస్తువులను కొనుగోలు చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు పూదరి అజయ్‌ను 9550659823 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# అన్నాభావు సాటే సేవలు చిరస్మరణీయం

-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య



ముధోల్:16ఆగస్టు(తెలంగాణ పత్రిక)

ప్రముఖ సామాజిక సంస్కర్త, దళిత సాహిత్య పితామహుడు అన్నా భావు సాటే సేవలు చిరస్మరణీయ మని ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య అన్నారు. ఆదివారం మండలంలోని గన్నోర గ్రామంలో అన్నా బహు భా వు సాటే 106వ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ముందుగా అన్నా భావు సాటే చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. అణగారిన వర్గా లకోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నా భావు సాటే అని కొనియాడారు. స మాజం కోసం ఆయన చేసిన మంచి పనులను గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో దళిత సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

# కల్తి రమకు రూ.40వేల ఆర్థిక సహాయం అందజేసిన ఇల్లందు ఆదివాసీ హెల్ప్ లైన్ సభ్యులు

**తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు16):**

ఇల్లందు మండలం మామిడిగుండాల నివాసి కల్తి రమ-రామయ్య దంపతులు ఇటీవల మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం వెళ్లి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో లారి గుద్ది రమ తీవ్రగాయాలపాలైంది. ఈలారి ప్రమాదంలో కుడికాలు తొడభాగం నుండి పాదం వరకు కండరం దెబ్బతిని, ఎడమకాలు విరిగింది. ఈ నేపథ్యంలో కుడికాలు ప్లాస్టిక్ సర్జరీ, ఎడమకాలు ఆపరేషన్ కు రూ.7లక్షల వరకు ఖర్చు అవుతుందని సహాయం చేయవలసిందిగా రమ భర్త కల్తీ రామయ్య ఆదివాసీ హెల్ప్ లైన్ ఇల్లందు వారిని సంప్రదించగా ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు మొదలగువారు స్పందించి విరాళాలు అందజేశారు. అలా సమకూర్చిన రూ.40వేల రూపాయలను ఆదివారం నాడు కల్తీ రమ భర్త రామయ్యకు ఇల్లందు కొమరం భీం కాలనీలో ఆదివాసీ హెల్ప్ లైన్ సభ్యులు



అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హెల్ప్ లైన్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి, హెల్ప్ లైన్ అధ్యక్షులు కుర్సం అంజయ్య, ఉపాధ్యక్షులు చాపల రమేష్ బాబు, కార్యవర్గసభ్యులు కొడెం కృష్ణయ్య, మోకాళ్ళ మోహన్రావు, పూణెం బాలరాజు, హెల్ప్ లైన్ సభ్యులు, దాతలు సూర్ణపాక స్వరూప, పాయం స్వరూప, ఎట్టి సుధీర్, సరియం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గోండ్వానా మహా పాదయాత్రను జయప్రదం చేయండి

**-GSP రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర**

**వెంకటాపురం.( నూగురు)16. తెలంగాణ పత్రిక.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఆదివారం. గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి దొర ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని మరియు భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆగస్టు 17 నుండి ఏదిర గుట్టల శ్రీ సమ్మక్క సారక్క ప్రాంగణం నుండి భద్రాచలం ఐటీడీఏ వరకు గోండ్వానా మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి ఎమ్మెల్యేలందరూ వర్షాకాల అసెంబ్లీ సమావేశంలో తీర్మానాలు చేయాలని లేదంటే తన జాతికే ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని ఆయన అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో బూర్జువ రాజకీయ పార్టీలే 1/7శ చట్టంపై దాడులు చేస్తున్నారని అందుకే బూర్జువ రాజకీయ పార్టీలను ఏజెన్సీ ప్రాంతాల నుండి తరిమికొట్టాలని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు చట్టానికి విరుద్ధంగా భూములు అక్రమంగా



కొనుగోలు చేయడం ప్రభుత్వ భూములను దౌర్జన్యంగాఆక్రమించుకోవడం ఇది చట్టానికి విరుద్ధమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల నుండి గిరిజనేతర్లను మైదాన ప్రాంతానికి తరలించాలని ఆయన డిమాండ్ చేశారు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు భద్రాచలం కేంద్రంగా గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేస్తే ఆదివాసి యువతకు ఆదివాసి చట్టాలపై జీవోలపై అవగాహన ఉంటుందని లేదంటే ఏజెన్సీ ప్రాంతం మొత్తం బూర్జువ రాజకీయ పార్టీల చేతిలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని అందుకే గోండ్వానా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని +ూా డిమాండ్ చేస్తుందని,రాజకీయ పార్టీలను ఏజెన్సీ ప్రాంతం నుండి ఎప్పుడైతే బహిష్కరిస్తామొ అప్పుడే ఆదివాసి చట్టాలు జీవోలు అమలు అవుతాయని ఆయన అన్నారు. ఆదివాసి యువతకు న్యాయ విద్య ఉంటేనే ఆ యువత రాజకీయ పార్టీలను ఎదురుకుంటారని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాలలో జీవో నెంబరు 3 నీ పునరుద్ధరించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 3 లేక ఆదివాసి యువత నిరుద్యోగులు గా ఉన్నారని అన్నారు జీవో నెంబర్ 3 రద్దు కావడానికి కారణం ఈ ప్రభుత్వాలేనని ఆయన మండిపడ్డారు. జీవో నెంబర్ 3 రద్దు చేయాలంటే ఏజెన్సీ ప్రాంతాలలో నిజ నిర్ధారణ చేసే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆయన ప్రశ్నించారు నిజ నిర్ధారణ లేకుండానే జీవో నెంబర్ 3 ని రద్దు చేయడం ఇది రాజ్యాంగ విరుద్ధం కాదా అని ఆయన ప్రశ్నించారు.జీవో నెంబర్ 3 ని తక్షణమే చట్టం చేసి ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం ఉద్యోగా అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు రేపు జరగబోయే గోండ్వానా మహా పాదయాత్రను జయప్రదం చేయాలని మీడియా ద్వారా ఆదివాసులకు పిలుపునిచ్చారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**-అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**ఆళ్లపల్లి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)**

మండలంలోని మర్కోడు గ్రామంలో శుక్రవారం ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి.ఉదయం నుంచే మహిళలు బోనాలు, పసుపు, కుంకుమలతో అమ్మవారి ఆలయానికి క్యూ కట్టారు.వేలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా హాజరై ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం అంతా జాతరను తలపించింది.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు భారీగా చేశారు.ఉత్సవానికి ప్రత్యేక



ఆకర్షణగా ఐజీ సౌండ్ ఏర్పాటు చేయడంతో యువత పెద్ద ఎత్తున పాల్గొని ఆనందించారు.ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి,ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్ ముఖ్య అతిథులుగా



పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామని సర్పంచ్ రమాదేవి తెలిపారు.

# తుప్పు పట్టిన సలాకతో నిర్మాణం నిలిచేనా

**-ప్రభుత్వ భవన నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణ కరువు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు పీజీ కళాశాల భవన నిర్మాణ పనులపై నాణ్యతకు సంబంధించి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ తుప్పు పట్టిన సలాకలు, నాణ్యత లేని ఇసుకను వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాల్సి ఉండగా, తుప్పు పట్టిన ఇనుప సలాకలను వినియోగించడం, నాణ్యత లేని ఇసుకను ఉపయోగించడం వల్ల భవనం పటిష్ఠతపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కళాశాల భవన నిర్మాణంలో ఇలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని వారు కోరుతున్నారు. సంబంధిత



అధికారులు వెంటనే నిర్మాణ పనులను పరిశీలించి, సలాకలు, ఇసుకతో పాటు ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యతను పరీక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు ప్రభుత్వ భవన నిర్మాణ పనుల్లో నాణ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణ పనుల నాణ్యతపై



అధికారులు స్పష్టత ఇవ్వాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.

## సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

**-ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్**



**ముధోల్:16ఆగస్టు(తెలంగాణ పత్రిక)**

సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ అన్నారు. ఆదివారం నేను సైతం కార్యక్రమంలో భాగంగా పోలీ సుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని నయాబాది వద్ద విట్టోలి రహదారికి 03 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అనుమానా స్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంతో పాటు, నేరాలు జరిగినప్పు డు నిందితులను త్వరగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు ప్రజలు తమ ఇళ్ల వద్ద, వ్యాపార సం స్థల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని పోలీసులకు సహకరించా లని సూచించారు.సీసీ కెమెరాల వినియోగం వల్ల నేరాల నియంత్ర ణతో పాటు ప్రజల్లో భద్ర తా భావం పెరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ యశ్వంత్, పోలీస్ సిబ్బంది అర్జున్, సందీప్ లు ఉన్నారు.

## మహిళా ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది



**కామారెడ్డి ,ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ చెరువులో దూకి నీళ్లు మింగుతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న మహిళ ప్రాణాలు కాపాడి 108 సిబ్బంది, మానవత్వం చాటుకున్న ఘటన కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పుష్ప గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చుట్టూ తిరుగుతుంది. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా జబ్బు నయం కాకపోవడంతో 44వ హైవే పక్కన ఉన్న పెద్ద చెరువులో సూసైడ్ చేసుకునేందుకు దూకింది. వెంటనే ఈ విషయాన్ని గమనించిన గ్రామస్తులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. అప్రమత్తమైన ఈఎంటి రాజేందర్, పైలట్ రాజయ్యలు అక్కడికి చేరుకొని నీళ్లలో నుంచి పుష్పను బయటకు తీసి, మింగిన నీళ్లను చికిత్స ద్వారా బయటకు కక్కించారు. అంతటితో ఊరుకోకుండా వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, ఆమె పర్సులో ఉన్న రెండు తులాల బంగారు పుస్తెలతాడు తో పాటు, దాంట్లో ఉన్న నగదును కుటుంబ సభ్యులకు అందించి తమ నిజాయితీని చాటుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు 108 సిబ్బంది చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పశువైద్య సేవల్లో ఉత్తమ ప్రతిభకు తేజారాణికి ఉత్తమ ఉద్యోగి పురస్కారం

**తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 16**

అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలు అందిస్తున్న వైద్యాధికారి డాక్టర్ యు. తేజారాణికి 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగి పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజారాణి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పురస్కారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో మరింత పట్టుదలతో విధులు నిర్వహిస్తూ దమ్మపేట ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, పశువులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. దమ్మపేట ప్రాంతంలోని రైతులు తమ పశువులను పశువైద్యశాలకు తీసుకువచ్చి వైద్య సేవలు పొందేందుకు మరింత ఆసక్తి చూపాలని ఆమె కోరారు. పశు వైద్యశాలలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, రైతులు తమ పశువులను తీసుకువస్తే తాను, సిబ్బంది కలిసి నిరంతరం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు

# ఆలయాల్లో శంభీపూర్ రాజు ప్రత్యేక పూజలు

-భౌరంపేట్‌లో వార్షికోత్సవం, బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 16:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం, శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ భౌరంపేట్ బంగారు మైసమ్మ తల్లి ఆలయానికి వెళ్లి





అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, భౌరంపేట్ గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని, గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

-56వ ఉచిత వైద్య శిబిరంలో బొంగునూరి కిషోర్‌రెడ్డి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 16:

పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్, బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బొంగునూరి కిషోర్‌రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 296 దుండిగల్ తండా-2 డివిజన్‌లో ఆదివారం బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 56వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ





వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. దుండిగల్ తండా-2, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్, నర్సింహారెడ్డి, గణేష్ నాయక్, ఆకాష్, కృష్ణ, మహేష్, సందీప్, రిజ్వాన్, టీమ్ బీకేఆర్ సభ్యులు, స్థానిక ప్రజలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మకు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు

-బౌరంపేట్‌లో ఘనంగా బోనాల మహోత్సవం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 16:

బంగారు మైసమ్మ తల్లి బోనాల మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను



అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. నల్లపోచమ్మ ఆలయంలోనూ పూజలు గాజులరామారంలోని శ్రీ నల్లపోచమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో యాదిరెడ్డి, రాము గౌడ్, బాల్‌రెడ్డి, విజయ్, సురేష్ వీరారెడ్డి, మహేష్, ఏనుగుల శ్రీనివాసరెడ్డి, సీహెచ్ బుచ్చిరెడ్డి, వెంకటస్వామి, రవి, కిరణ్, విజయ్‌కుమార్, జ్ఞానేశ్వర్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఆటోల బంద్

-పోస్టర్లను విడుదల చేసిన ఆటో యూనియన్

రామకృష్ణాపూర్ - తెలంగాణ పత్రిక

ఈనెల 24న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో యూనియన్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కు పిలుపునిస్తున్న సందర్భంగా పట్టణంలోని ఆటో యూనియన్ నాయకులు పోస్టర్ ని విడుదల చేస్తూ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎన్నో రకాల ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరచి ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తున్నాయని తమకు



న్యాయం చేయాలని అన్నారు. పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎనగంటి సంపత్ యాదవ్ ఉపాధ్యక్షుడు పాక అంజయ్య, ప్రధాన కార్యదర్శి జిడి రవి,కుర్రె ఓదెలు,అలుక పున్నం,పుట్ట మధు,ట్రెసరర్ కుంసోత్ సీతారాం, ముల్కల నర్సన్న,రవి,ఆటో నాయకులు, డ్రైవర్స్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

ముధోల్:16ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రానికి చెందిన జంబుల రవి తల్లి, ఉప సర్పంచ్ కోరి లావణ్య తండ్రి, వార్డ్ సభ్యులు సతీష్ తండ్రి ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు. అదేవిధంగా కోలిగల్లీకి చెందిన యువరైతు ముద్గల సాయినాథ్ విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాల ను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మె ల్యే వెంట మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ సర్పంచ్ గంట శ్రీనివాస్,నాయకులు సప్పటో ళ్ల పోతన్న, గంగా ప్రసాద్ తోపాటు తదితరులున్నారు.



## పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడుకి సన్మానం



కామారెడ్డి , ఆగస్టు 16, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అందే గణేష్ ను ఆదివారం కామారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సిరి గాధ లక్ష్మీ నరసింహులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐరేని నరసయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మెర రాజయ్య, కోశాధికారి సబ్బని ధర్మపురి, డివిజన్ అధ్యక్షుడు తుమ్మ మచ్చేందర్, పద్మశాలి సంఘం జిల్లా ఎన్నికల కన్వీనర్, న్యాయవాది జగన్నాథం, కో కన్వీనర్ ,న్యాయవాది సిద్ధరాములు, కామారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు సబ్బని కృష్ణ హరి, జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు ఉన్నారు.

## న్యాతాని ప్రవీణ్‌ను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు, ఆగస్టు 16: (తెలంగాణ పత్రిక):

మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు న్యాతాని ప్రవీణ్ అనారోగ్యంతో వరంగల్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రవీణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదాలు



తెలంగాణ పత్రిక ఆగస్టు16

గద్దపాక ప్యాక్స్ చైర్మన్ గోపగోని బస్వయ్య గౌడ్ గారి కుమారుడి నిశ్చితార్థ కార్యక్రమానికి టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ గారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి తిరుపతి గారు, మెట్‌పల్లి ప్యాక్స్ చైర్మన్ గాజుల మహేష్ గారు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి గారు, ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గొట్టే మధు గారితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు --- వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలని కోరుకుంటున్నాం.

## రైతులకు అందుబాటులో డీఏపీ

తానూర్:16ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హంగీర్గ సొసైటీలో డీఏపీ (ఖాద్యా) ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఈఓ సాయి రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం 8:30 గంటల నుంచి సొసైటీ కార్యాలయంలో రైతులకు డీఏపీ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకువచ్చి తీసుకువెళ్లాలని సూచించారు.

## ముధోల్ సబ్ ట్రెజరీ అధికారికి ప్రశంస పత్రం



ముధోల్:ఆగస్టు16(తెలంగాణ పత్రిక)

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముధోల్ సబ్ ట్రెజరీ అధికారి బీ.జయరాంకు జిల్లా కలె క్టర్ భవేష్ మిశ్రా,శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేముల వీరేశం చేతుల మీదుగా 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రశంస పత్రం అందజేశారు. ప్రభుత్వ సేవల ను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిం చినందుకు అధికారిని కలెక్టర్ అభి నందించారు.ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.ఉత్త మసేవలు అందించే ఉద్యోగులను ప్రోత్సహించడం ద్వారా మరింత బాధ్యతతో పనిచేసేలా ఉత్సాహం కలుగుతుందని తెలిపారు.ప్రశంస పత్రం అందుకున్న సబ్ ట్రెజరీ అధి కారి బీ.జయరాం కలెక్టర్‌కు కృతజ్ఞ తలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న ధర్మారం జాబితపూర్ యువకులు

-మృతుని కుటుంబానికి 43 వేల ఆర్థిక సాయం



జగిత్యాల, ఆగస్టు16 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన దీకొండ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని గుర్తించిన ధర్మరాం జాబితపూర్ గ్రామ యువకులు మానవత్వంతో ముందుకొచ్చారు. తమవంతు సహాయంగా విరాళాలు సేకరించి మొత్తం 43 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని మృతుడు శ్రీనివాస్ భార్యకు గ్రామ సర్పంచ్ పరమాల సుమలతమల్లేష్ ఉప సర్పంచ్ దీకొండ ప్రేమ్‌నాథ్ గ్రామ యువకులు కలిసి అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ధర్మారం జాబితపూర్ గ్రామ యువకులను పలువురు అభినందించారు. యువతలో సేవాభావం మానవత్వం వెల్లివిరియడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. వారి వెంట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నక్క సతీష్ గంగాధరి గంగనరసయ్య నీలం గంగారం ధనేశ్వరరావు నలువాల గంగారాం ఈదుల లింగయ్య రామంచల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అక్రమ ఇంజెక్షన్ల దందా గుట్టురట్టు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాజధాని నగరంలో అక్రమంగా ఇంజెక్షన్లు, మందులు విక్రయిస్తున్న ముఠా గుట్టును హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ మరియు రాజేంద్రనగర్ పోలీసులు గుట్టు రట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించిన పోలీసులు, చట్టవిరుద్ధంగా నిషేధిత/అక్రమ ఇంజెక్షన్లను విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి పెద్ద ఎత్తున ఇంజెక్షన్ బాటిళ్లు, మందులను స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ దందా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు హెచ్చరించారు. రాజేంద్రనగర్ పోలీసుల సంయుక్త దాడులు ముగ్గురు నిందితుల అరెస్ట్, భారీగా అక్రమ ఇంజెక్షన్లు స్వాధీనం

## మర్కోడు స్కూల్లో తాగునీటి నిర్లక్ష్యం ప్లాస్టిక్ డ్రమ్ములో నీరే గతి

-దోమలు,దుర్గంధంతో విద్యార్థుల అవస్థలు

ఆల్లపల్లి ఆగస్టు 16 (తెలంగాణ పత్రిక)

మండలంలోని మర్కోడు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక సౌకర్యాల కొరత విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తోంది. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వందలాది మంది విద్యార్థులు చదువుతున్న ఈ పాఠశాలలో తాగునీరు,పారిశుద్ధ్యం,పరిసరాల శుభ్రత లేకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్లాస్టిక్ డ్రమ్మే ఆధారం పాఠశాలలో ఫిల్టర్ గానీ,ఆర్ఓ ప్లాంట్ గానీ లేకపోవడంతో విద్యార్థులు ప్లాస్టిక్ డ్రమ్ములో నిల్వ చేసిన నీటినే తాగుతున్నారు.వేడికి,దుమ్ముకు గురవుతున్న ఆ నీరు ఆరోగ్యానికి హానికరంగా ఉందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.స్కూలు ఆవరణ మొత్తం గడ్డి చెత్తతో నిండిపోయింది.సరైన పారిశుద్ధ్యం లేకపోవడంతో దోమల బెడద అధికంగా ఉంది.వర్షాకాలంలో ఇది అంటు వ్యాధులకు



కారణమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. విద్యార్థులు వాడుకోవడానికి పాఠశాలలో ఒకే ఒక మరుగుదొడ్డి ఉంది.అది కూడా అపరిశుభ్రంగా ఉంది. పాఠశాల భవనానికి ఆనుకునే



ఉండటం వల్ల వచ్చే దుర్వాసనకు విద్యార్థులు తరగతి గదుల్లోనే ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వ నిధులతో కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లు ఉన్నా వాటిని ఇంతవరకు వినియోగంలోకి తేలేదు. దీనిపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని గ్రామస్తులు మండిపడుతున్నారు.వెంటనే స్పందించి శుద్ధి చేసిన తాగునీరు, అదనపు మరుగుదొడ్లు, పరిసరాల శుభ్రత కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు డిమాండ్ చేస్తున్నారు.సమస్యలను పరిష్కరించకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## ఇల్లంతకుంటలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం

-దేశానికి మనమేమిచ్చాం అని ఆలోచించాలి"
-రేగుల కార్తీక్

ఇల్లంతకుంట, ఆగస్టు 16 తెలంగాణ పత్రిక

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ రాజరాజేశ్వర కళ్యాణమండపంలో యువ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.యువ సమ్మేళన సమితి అధ్యక్షులు రేగుల కార్తీక్ మాట్లాడుతూ... దేశం మనకేమిచ్చింది అని కాకుండా దేశానికి మనమేమిచ్చాం అని ఆలోచించాలని అన్నారు. యువతే భవిష్యత్ తరానికి పట్టుకొమ్మలని, దేశభక్తి, ధర్మ మార్గంలో నడుస్తూ హిందూ ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వక్తగా పాల్గొన్న విభాగ్ బౌద్ధిక్



ప్రముఖ్ శ్రీ సామల కిరణ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకారులు దేశం కోసం జీవితాలను త్యాగం చేస్తేనే నేడు స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ శతవసంతాల సందర్భంగా ప్రతి గ్రామంలో శాఖ నిర్వహించాలని సూచించారు. యువత మత్తు, మాదకద్రవ్యాలు, మొబైల్ గేమ్స్, ఇన్‌స్టాగ్రామ్‌కు బానిస కాకుండా శారీరక శ్రమ, దేశభక్తి, దైవభక్తితో జీవిత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ప్రపంచంలోనే భారత్ లో యువశక్తి ఎక్కువగా ఉందని, వారి ఆలోచనల ప్రభావం దేశంపై ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని అంజన్న, ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్, సహ కార్యవాహ కాసుపాక కిషన్, బౌద్ధిక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ, శారీరక ప్రముఖ్ కాంకటి శ్రీకాంత్, ప్రచార ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి, బి హె పి మండల అధ్యక్షులు ఏగుర్ల శ్రీనివాస్, సర్పంచ్ ఎం రాజు, బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ తో పాటు 100 మంది యువకులు, స్వయంసేవకులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీనీ జయప్రదం చేయండి

-జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ వై . ఓమయ్య పిలుపు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 16.

కేంద్ర ప్రభుత్వం అవిలంబిస్తున్న ప్రజా, కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలోని జంతర్ మంతర్ గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నేడు సిపిఐ కోటగిరి మండలం స్థాయి కార్యకర్తల సమావేశం ఏ.విటల్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.ఓమయ్య, బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ దుబాస్.రాములు హాజరై మాట్లాడుతూ.... బిజెపి గత 12 సంవత్సరాల క్రితం దేశంలో అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు వారి వ్యక్తిగత ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక మాట తప్పిందని, ప్రజా సంక్షేమానికి నిధులు





లేవని చెబుతూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలను మాఫీ చేస్తున్నదన్నారు. ప్రస్తుతం ప్రజలు అనునిత్యం వాడుతున్న నిత్యవసర వస్తువుల ధరలను రోజు,రోజు పెంచుతూ ప్రజలపై భారాలనుమోపుతున్నదని, స్వాతంత్రం రాకమందు వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నీ రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువస్తున్నారని, రైతాంగం పండించే పంటలకు స్వామినాథన్ సిఫారసు మేరకు గిట్టుబాటు ధరలు పెంచకపోగా విదేశీ వాణిజ్యం పేరుతో ఇతర దేశాల నుండి పంట ధాన్యాలను తెచ్చి దేశంలో పండే పంటలకు ధరలు లేకుండా చేసే కుట్ర జరుగుతున్నాయన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల నాయకులు నల్ల.గంగాధర్, పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే.ప్రసాద్, నాయకులు శంకర్, సున్నం.రాము, కప్ప.సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని బిజెపి డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు డిమాండ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 16 కరీంనగర్

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం 21 కోట్ల మంది రేషన్ కార్డుదారులకు దాదాపు 90 కోట్ల మంది జనాభాకు ప్రతినెల ఒక్కొక్క వ్యక్తికి ఉచితంగా ఐదు కేజీల బియ్యం అందించడం జరుగుతుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కరీంనగర్ డిప్యూటీ మేయర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు తెలిపారు ఆదివారం ఓ ప్రకటనలో యాదగిరి గారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ ప్రక్రియను రాబోయే 2031 సంవత్సరం వరకు పొడిగించడం జరిగిందని స్పష్టం చేశారు నరేంద్ర మోడీ గారు పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదనే గొప్ప ఉద్దేశంతో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకానికి శ్రీకారం చుట్టాలని తెలిపారు ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రెండు కోట్ల మంది ప్రజలకు రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా ఐదు కిలోల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ద్వారా నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో రాష్ట్రంలోని రెండు కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తూ ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాత్రం నిన్నటి నుండి జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులో



ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టకపోవడం చాలా బాధాకరమని అన్నారు దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడ్డ అత్యున్నతమైన పదవిలో ఉన్న ప్రధానమంత్రి గారి ఫోటోను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులో ముద్రించకపోవడం విచారకరం అన్నారు అంతేకాకుండా దేశంలోని మిగతా రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద రెండు కోట్ల మంది ప్రజలకు మోడీ ఉచితంగా బియ్యం అందిస్తున్న గొప్ప నేత కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ విధానాన్ని ఉల్లంఘించి ఇలాంటి చర్యకు పాల్పడడం శోచనీయమన్నారు స్మార్ట్ రేషన్ కార్డులో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను ముద్రించకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం చాలా బాధాకరమన్నారు ప్రజలకు అందించే నూతన స్మార్ట్ రేషన్ కార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఫోటోలు ఏర్పాటు చేయడం తమ ప్రభుత్వం నిర్ణయం అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ద్వారా కూడా నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం అందుతున్నాయి కాబట్టి ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను కూడా ముద్రించాల్సిందని డిమాండ్ చేశారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం 2031 వరకు కొనసాగడం జరుగుతుందని ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నూతన స్మార్ట్ వేసిన కార్డులలో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలు ముద్రించి వివరించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించిన కేంద్ర ప్రభుత్వం చేసే ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాన్ని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నిరాటంకంగా కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

# అన్నం తింటున్నామా... విషం తాగుతున్నామా?

# అడుగడుగునా కల్తీ మాయాజాలం...

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పొద్దున లేస్తే తాగే పాల నుంచి రాత్రి పడుకునే ముందు తినే అన్నం వరకు ప్రతీదీ కల్తీ మాయాజాలంలో చిక్కుకుపోతోంది. నిత్యావసర వస్తువుల నుంచి కూరగాయల వరకు ఏది చూసినా అంతా నకిలీమయం అయిపోయింది. లాభాల కక్కుర్తి కోసం కొందరు నరరూప రాక్షసులు సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సరుకుల నాణ్యతను తాకట్టు పెట్టి, ప్రజల ఆరోగ్యాలను పణంగా పెడుతూ కోట్లు గడిస్తున్నారు. మనం రోజూ వాడే బియ్యం, కందిపప్పు, శనగపప్పు, వంట నూనెల్లో ప్రమాదకర రసాయనాలు కలుపుతున్నారు. చివరికి వంటింట్లో వాడే మసాలా దినుసులైన లవంగాలు, జీలకర్ర, పసుపు, కారం పొడులను కూడా వదలడం లేదు. మార్కెట్‌లో మెరిసిపోయే పచ్చటి కూరగాయలు కూడా రసాయన రంగుల దెబ్బకు రూపాంతరం చెందినవే కావడం గమనార్హం. ఈ పరిస్థితికి ప్రత్యక్ష ఉదాహరణగా ఇటీవల హైదరాబాద్‌లోని కల్తీ సోన్‌పాపిడి తయారీ గుట్టును పోలీసులు, ఆహార భద్రతా అధికారులు రట్టు చేశారు. ప్రజలు ఇష్టంగా తినే తీపి పదార్థాల్లో కూడా నాసిరకం వస్తువులు, హానికర రసాయనాలు కలి పి అమ్ముతున్న ముఠాను అధికారులు పట్టుకుని, వారి వద్ద నుంచి పెద్ద ఎత్తున కల్తీ పదార్థాలు, రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషతు ల్యమైన ఆహారం తిని సామాన్య ప్రజలు క్యాన్సర్, గుండెజబ్బులు, కాలేయం, మూత్రపిండాల వైఫల్యం



వంటి ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారు. సంపాదించిన డబ్బంతా ఆసుపత్రుల పాలు చేయాల్సి వస్తోంది. అధిక లాభాల కోసం కల్తీకి పాల్పడుతున్న ముఠాల పట్ల ప్రభుత్వం, ఆహార భద్రతా అధికారులు అత్యంత కఠినంగా వ్యవహరించాలి. ఆహార భద్రత చట్టాలను పటిష్టంగా అమలు చేస్తూ, కల్తీదారులకు జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడేలా చూడాలి. ప్రజలు కూడా వస్తువులు కొనేటప్పుడు కేవలం తక్కువ ధర లేదా మెరుపు చూసి మోసపోకుండా నాణ్యతా ప్రమాణాలను పరిశీలించాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి కల్తీకి వ్యతిరేకంగా గళం విప్పినప్పుడే ఈ నకిలీ రాయుళ్లకు చెక్ పెట్టడం సాధ్యమవుతుంది.

# కేసీఆర్ మౌనం వెనుక వ్యూహం ఏమిటి?

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ మౌనంపై తీవ్ర చర్చ జరుగుతోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మరియు మంత్రులు నిత్యం కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ కేసీఆర్ మాత్రం ఫార్మ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. తెలంగాణ సాధకుడిగా సుదీర్ఘ అనుభవం ఉన్న ఒక నాయకుడు ఇలా నిశ్శబ్దంగా ఉండటం వెనుక పెద్ద వ్యూహమే దాగి ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులు, చెరువులు నిండినప్పటికీ కాళేశ్వరం నిర్వహణ మరియు డిజైన్లపై రాజకీయ రగడ మాత్రం చల్లారలేదు. ఈ సమయంలో ప్రాజెక్టుల రూపశిల్పిగా కేసీఆర్ వచ్చి మాట్లాడాలని ప్రజలు భావిస్తున్నా ఆయన ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేసే విమర్శలకు పార్టీ నాయకులు కేటీఆర్ మరియు హరీష్ రావు క్షేత్రస్థాయిలో గట్టిగా కౌంటర్ ఇస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకత్వానికి బాధ్యతలు ఇచ్చి వారి పోరాటాన్ని గమనించడం కేసీఆర్ వ్యూహంలో భాగమని తెలుస్తోంది. కేసీఆర్ మౌనానికి మూడు ముఖ్యమైన కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది ప్రభుత్వం చేసే విమర్శలకు ఇప్పుడే తొందరపడి సమాధానం చెప్పకుండా సరైన సమయం కోసం



వేచి చూడటం. రెండవది కాళేశ్వరంపై వివిధ విచారణలు జరుగుతున్నందున న్యాయ నిపుణుల సలహాల మేరకే మాట్లాడటం. మూడవది ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రైతు భరోసా, రుణమాఫీ వంటి అంశాలపై ప్రజల స్పందనను నిశ్శబ్దంగా అంచనా వేయడం. తెలంగాణ ఉద్యమ కాలం నుండి కేసీఆర్ శైలిని గమనిస్తే ఆయన నిశ్శబ్దంగా ఉన్న తర్వాత ఇచ్చే పిలుపు అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. త్వరలోనే అసెంబ్లీ వేదికగానో లేదా భారీ బహిరంగ సభ ద్వారానో ఆయన తన మౌనాన్ని వీడి రాజకీయాల్లో కొత్త సంచలనానికి తెరలేపే అవకాశం ఉంది.


© A.PRABHAKAR RAO

## హైదరాబాద్-అమరావతి: పక్కపక్కనే హైస్పీడ్ రైల్.. 12 వరుసల ఎక్స్‌ప్రెస్ వే!

-హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు, ఫ్యూచర్ సిటీ-బందరు ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం
-రెండు ప్రాజెక్టులు ఒకదానికొకటి సమాంతరంగా నిర్మాణం
-రెండు మార్గాలకు కలిపి ఒకేసారి భూసేకరణ చేపట్టేందుకు ప్రణాళిక
-ఫ్యూచర్ సిటీ, అమరావతి, బందరు పోర్టు మధ్య కనెక్టివిటీ బలోపేతం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎడమవైపు రోడ్డు, కుడివైపు రైలు మార్గం ఉండేలా అలైన్‌మెంట్ ఖరారు హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, బందరు పోర్టులను అనుసంధానించేలా రెండు భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు సమాంతరంగా పరుగులు పెట్టనున్నాయి. హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ రైల్వే లైన్, ఫ్యూచర్ సిటీ–బందరు పోర్టు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలను పక్కపక్కనే నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమికంగా అంగీకరించాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, హైదరాబాద్–విజయవాడ ప్రస్తుత జాతీయ రహదారికి ఎడమవైపు ఎక్స్‌ప్రెస్‌వే, కుడివైపు హైస్పీడ్ రైలు మార్గం ఉండేలా అలైన్‌మెంట్ ఖరారు చేశారు.

**760 కిలోమీటర్ల హైస్పీడ్ రైలు మార్గం**

హైదరాబాద్–అమరావతి–చెన్నై మధ్య ప్రతిపాదించిన ఈ హైస్పీడ్ రైల్వే కారిడార్ మొత్తం పొడవు 760 కిలోమీటర్లు. ఇందులో తెలంగాణ పరిధిలో 180 కిలోమీటర్ల మేర నిర్మాణం జరగనుంది. ఈ మార్గంలో శంషాబాద్, భారత్ ఫ్యూచర్ సిటీ, డ్రై పోర్టు, నాగార్జునసాగర్ (హాలియా), వాడపల్లి వద్ద స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2.24 లక్షల కోట్లు కాగా, దాదాపు 790 హెక్టార్ల భూమి అవసరమని ప్రాథమికంగా నిర్ధారించారు. ఇప్పటికే ఈ మార్గంలో మార్కింగ్ పనులు పూర్తయ్యాయి.

**298 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే**

హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) మధ్యలో ఉన్న ముచ్చర్ల ఫ్యూచర్ సిటీ సమీపంలోని తిప్పారెడ్డిపల్లి వద్ద ఈ 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభం కానుంది. ఇది అమరావతి మీదుగా మచిలీపట్నం–బందరు పోర్టుకు అనుసంధానమవుతుంది. మొత్తం 297.82 కిలోమీటర్ల పొడవున్న ఈ మార్గంలో తెలంగాణ పరిధిలో 118 కిలోమీటర్లు (40 గ్రామాల మీదుగా), ఏపీలో మిగిలిన భాగం (60 గ్రామాల మీదుగా) విస్తరించి ఉంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ రెండు భారీ ప్రాజెక్టులకు వేర్వేరుగా కాకుండా ఒకేసారి భూసేకరణ చేపట్టాలని అధికారులు యోచిస్తున్నారు. ఒకే కారిడార్‌లో రోడ్డు, రైలు మార్గాల నిర్మాణం వల్ల భూసేకరణ భారం తగ్గడమే కాకుండా, హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి, బందరు పోర్టుకు ప్రయాణ, సరుకు రవాణా సమయం గణనీయంగా ఆదా కానుంది.

## తీగలగుట్టపల్లి ఆర్ఓబీ పనులను వెంటనే పూర్తిచేయాలి

-కాంగ్రెస్ పార్టీ 3 వ డివిజన్ అధ్యక్షుడు మూల కృష్ణారెడ్డి.

తెలంగాణ పత్రిక ప్రతినిధి



నగరంలోని తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద మూడేళ్లుగా నత్తనడకలా కొనసాగుతున్న ఆర్ఓబీ నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజల రవాణా కష్టాలను తీర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజేందర్ రావు సూచన మేరకు ఆదివారం 3వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ సమీపంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మూల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్ఓబి నిర్మాణ ప్రాంతంలో ఉన్న సర్వీసు రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారని, ఐదు నిమిషాల్లో చేరుకోవాల్సిన గమ్యానికి గంట సమయం పడుతోందని, నిర్మాణ పనులు రోజుకు నాలుగైదు గురు కూలీలతో నత్తనడకన సాగుతున్నాయని మండిపడ్డారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ గతంలో ఎన్నికల ముందే శంకుస్థాపన చేసి వదిలేశారని, మళ్లీ ఎన్నికలు వస్తేనే పూర్తిచేస్తారా అని ప్రశ్నించారు. అధికారులు స్పందించి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, 28 వ డివిజన్ కార్పొరేటర్ బానోతు భాస్కర్ నాయక్, సీనియర్ నాయకులు కాశెట్టి శ్రీనివాస్, మూడవ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రెండవ డివిజన్ అధ్యక్షులు కొలగాని అనిల్, ఉమ్మెంతల మనోహర్ రెడ్డి, బానోత్ రాము, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.